www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 15 ఆగస్టు 2025

5

తూర్పుగోదావరి





కడియం పల్ల వెంకన్న నర్సరీలో మొక్కలతో పంద్రాగస్టు కూర్పు

ఉచిత బస్సుకు వేళాయే...

- అందుబాటులో సర్వీసులు 223
- నేటి నుంచి మహిళలకు ఉచిత బస్సు సర్వీసులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆర్‌టిసి యంత్రాంగం



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన స్త్రీ శక్తి పథకం నేటి నుంచి అమల్లోకి రానుంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని గతంలో ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లాలో బస్‌లు సిద్ధం అయ్యాయి. మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ పథకం ఢిల్లీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో అమలవుతోంది. ఎన్నికలకు ముందు సిఎం చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' ప్రధానమైన వాగ్దానం. పథకం ప్రారంభించిన తర్వాత ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకూడదనే ఉద్దేశంతో ఆ రాష్ట్రాల్లో ఇప్పటికే అధ్యయనం చేయించి ఒక అంచనాకు వచ్చారు. జిల్లాలోని రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల నుంచి రోజూ 99 మార్గాల్లో సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 73 మార్గాల్లో ఉచిత సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

అందుబాటులో 223 సర్వీసులు

జిల్లాలోని రాజమహేంద్రవరం, నిడద వోలు, కొవ్వూరు, గోకవరం డిపోల్లో 283 బస్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజూ 266 సర్వీసులు అందుబాటులో ఉండగా తాజాగా మహిళలకు 223 సర్వీసులు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే పల్లె వెలుగు బస్సులను పూర్తిగా పరీక్షించి ఆ మేరకు మరమ్మతులు పూర్తి చేశారు. జిల్లాలో ప్రతి రోజూ సగటున 72 వేల మంది ప్రయాణికులు ఆర్‌టిసి సేవలను వినియోగించుకుంటున్నారు. వీరిలో 32 వేల మంది మహిళా ప్రయాణికులు ఉంటారని అంచనా. తాజాగా పథకం ప్రారంభించిన తర్వాత బస్సుల సీటింగ్ కెపాసిటీకి మించి రద్దీగా ప్రయాణికులు ఉండే అవ కాశం ఉంది. ఈమేరకు 45 వేల నుంచి 50 వేలకు పెరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో బాగా పాతబడిన వాటి బాడీలను పల్లెవెలుగు బస్సులతో మార్పుచేస్తున్నారు.

అన్ని ఏర్పాట్లూ పూర్తి

మహిళలకు ఉచిత ప్రయాణం నేటి నుంచి అందుబటులోకి రానుంది. ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా బస్సులను ఇప్పటికే సిద్ధం చేశాం. రాజమహేంద్రవరంలో ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఇతర శాసన సభ్యులు హాజరుకానున్నారు. ఇప్పటికే బస్ పాస్ తీసుకున్న బాలికలు జీరో టికెట్‌తీసుకోవాల్సిన అవసరం లేదు.

- సత్యనారాయణమూర్తి, డిపిటిఒ, తూర్పుగోదావరిసు

ఆర్‌టిసి డిపోలు : 4
మొత్తం బస్సులు : 283
అందబాటులో ఉన్న సర్వీసులు : 266
రోజుకు సగటు ప్రయాణికులు : 72వేలు
మహిళా ప్రయాణికులు : 32 వేలు
ఉచిత ప్రయాణానికి అనుమతించే సర్వీసులు : 223
పెరగనున్న మహిళా ప్రయణికులు : 50వేలు

గుర్తింపు కార్డు తప్పనిసరి

నేటి నుంచి ఈ ఉచిత బస్సు పథకం అమల్లోకి రానుంది. నిర్దేశించిన సర్వీసుల్లో రాష్ట్రంలోఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించొచ్చు. అయితే ప్రయాణీకులు తమ గుర్తింపు కార్డును చూపించి జీరో టికెట్‌ను కండక్టరు వద్ద తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ఉచిత ప్రయాణం మొదలు పెట్టిన తొలి రోజుల్లో తెలంగాణ, కర్నాటక చాలా కష్టాలు ఎదుర్కొన్నాయి. ఆర్టీసీలో పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగులో దాదాపు 50 శాతం మంది ప్రయాణిస్తున్నారు. అయితే ఇప్పటికే జిల్లాలోని విద్యార్థులు స్టూడెంట్ పాస్‌లు తీసుకున్నారు. వారికి పాలనా యంత్రాంగంవారికి ఎటువంటి ఉపశమనం కల్పిస్తుందో వేచిచూడాల్సి ఉంది.

ఈ బస్సుల్లో ఉచితం కాదు...

రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు కొన్ని సర్వీసులకు మాత్రమే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంది. ఇంద్ర ఎసి, సూపర్ లగ్జరీ, ఆల్ట్రా డీలక్స్ కలిపి 50 సర్వీసులకు ఈ పథకం వర్తించదు. ముఖ్యంగా ఇక్కడ నంచి నడిచే అంతర్రాష్ట్ర సర్వీసుల్లోనూ ఈ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఉండదు. భద్రాచలానికి రాజమహేంద్రవరం డిపో నుంచి 10, గోకవరం డిపో నుంచి 3, అటు నుంచి మరో 3 మొత్తం కలిసి 16 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడుస్తున్నాయి. వీటిలో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదు. గోకవరం నుంచి రాజమహేంద్రవరం మీదుగా సీలేరుకు నడిచే ఎక్స్‌ప్రెస్‌లో మాత్రం అవకాశం కల్పించారు. రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు రోజూ తిరిగే నాన్‌స్టాప్ సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణానికి అనుమతి లేదు.

కాలువలు, చెరువుల రక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కాలు వలు, చెరువుల సంరక్షణకు ప్రాధాన్యత కల్పిస్తామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం అమరావతి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వివరాలను ఆమె వెల్లడించారు. నీటి వినియోగదారుల సంఘాలు, అధి. కారులు, ప్రజా ప్రతినిధులతో నీటి భద్రత, భూగర్భ జలాల రీచార్జ్, కాలువలు-చెరువుల నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర చర్చ జరిగిందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో గోపాలపురం, అనపర్తి, గోకవరం మండలాల్లో సాగునీటికి బోరు బావులపై అధికంగా ఆధారపడటం వల్ల భూగర్భ జలాల స్థాయి తగ్గిందన్నారు. గోదావరి డెల్టా మండలాల్లో మాత్రం సాధారణ స్థాయిలో ఉందన్నారు. భూగర్భ జలాల రీచార్జ్ కోసం నీటి కుంటలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పనులను ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడతామన్నారు. అలాగే సాంకేతిక మార్గదర్శకాలు అందించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే, నీటి వినియోగ దారుల సంఘాలు, అధికారులు సమన్వయంతో పనిచేసి, కాలువలు ఆక్రమణలకు గురి కాకుండా, తూడు తొలగింపు, పూడిక తీత పనులు చేపట్టి, శివారు భూములకు కూడా నీరందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యవసాయం, తాగునీటి సరఫరా, పరిశ్రమల అవసరాలకు నీరు అత్యంత కీలకమని, అందువల్ల నీటి భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కాచ్‌మెంట్ ఏరియాల వారీగా ఇరిగేషన్ అధికారులను కేటాయించి, రైతులు, నీటి సంఘాల సమన్వయంతో ఆయా ప్రాంతాల్లో నీటి భద్రత, భూగర్భ జలాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెసి చిన్నరాముడు, ఇరిగేషన్ ఎస్ఇ కె.గిరిధర్, సిఇ శేషుబాబు, తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్ అధ్యక్షులు వేగి శ్రీనివాస్‌రావు, కెవిఆర్ సూరంపాలెం ప్రాజెక్ట్ అధ్యక్షులు ఉంగరాల రాములు, వైస్ ఛైర్మన్‌లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌లు, సభ్యులు, అధికారులు, సాగునీటి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

16, 17న పోలవరం నిర్వాసిత ప్రాంతాల్లో సిపిఎం పర్యటన

పాల్గొనున్న సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఎంఎ.బేబి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ తదితరుల

సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఎ.బేబి, రాజ్యసభ సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిట్టాస్ ఈ నెల 16, 17 తేదీల్లో పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ముంపు ప్రాంతాల్లో పర్యటించనున్నారు. స్థానిక శ్యామల సెంటర్ సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి అరుణ్ ఈ వివరాలను వెల్లడించారు. సిపిఎం బృందం ఆగస్టు 16వ తేదీ ఉదయం 11 గంటలకు రాజమహేంద్రవరం విమానాశ్రయం చేరుకుని అక్కడ నుంచి దేవిపట్నం మండలంలో నిర్వాసిత గ్రామాలకు వెళ్తారని తెలిపారు. 17వ తేదీన చింతూరు మండలంలో నిర్వాసితుల కాలనీల్లో పర్యటిస్తారని తెలిపారు. సిపిఎం కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తులో 16న విమానాశ్రయానికి చేరుకుని బృందానికి ఘనంగా స్వాగతం పలకాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాంబాబు, బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎస్.మూర్తి, ఐ.సుబ్రహ్మణ్యం, బి.పూర్ణిమ రాజు, ఎం.సుందరబాబు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కొవ్వూరు

రానున్న రోజుల్లో వర్షాలు, పిడుగులు ఎక్కువగా ఉండే అవకాశం నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన కొవ్వూరు ఆర్‌డిఒ రాణిసుస్మిత అధికారులకు సూచించారు. గురువారం మండల స్థాయి అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందితో ఆమె జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ రాణిసుస్మిత మాట్లాడారు. రానున్న 5 రోజులు సిబ్బంది గ్రామ స్థాయిలో 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో ముంపుకు గురైన ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని, టామ్‌టామ్ ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. గట్లు తెగిన లేదా ముంపు ముప్పు ఉన్న గ్రామాల్లో పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలన్నారు. పిడుగుల నుంచి రక్షణ కోసం ఇంటి పైభాగంలో మెరుపు రాడ్ (లైట్‌నింగ్ అరెస్టర్) అమర్చ డం, పొడవైన చెట్లు లేదా విద్యుత్ స్తంభాల కింద నిలబడ కుండా ఉండడం, పిడుగులు పడే సమయంలో విద్యుత్ పరికరాలను ప్లగ్ నుంచి తీసేయడం, నీటి పైపులు లేదా కుళాయి నీటిని వాడకపో వడం, బయట ఉన్నప్పుడు మోకాళ్లపై కూర్చో వడం వంటివి పాటించాలన్నారు. డివిజన్‌లో ఐదు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కొవ్వూరు మండలం మద్దూరు జడ్‌పి హైస్కూల్, చాగల్లు మండలం దారవరం ఎంపిపి స్కూల్ భవనం, నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామం ఎంపియుపి స్కూల్, తాళ్లపాలెం గ్రామం ఎంపిపి ఎలిమెంటరీ స్కూల్, రావిమెట్ల గ్రామం ఎంపిపి ఎలిమెంటరీ స్కూల్స్‌లో పునరావాస శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు

హోటళ్ల ఏర్పాటుకు నామమాత్రపు ధరలకే భూములు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



హోటళ్ల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమహేంద్రవరం నగరంలో హోటళ్ల నిర్మాణం చేపట్టే వారికి నామమాత్రపు ధరలకే భూములు కేటాయించనున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలోని హోటల్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆమె సమావేశమ య్యారు. ఆమె మాట్లాడుతూ పుష్కరాల సమయంలో నగరంలో లాడ్జింగ్ సౌకర్యాల విస్తరణపై చర్చించారు. పుష్కరాల రోజుల్లో నగరంలో రోజుకు ఒక లక్ష మందికి వసతి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. చిన్న హోటళ్లు, కాంప్లెక్సులు నిర్మించదలచిన వారికి ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఇప్పటికే హోటళ్లు నడుపుతున్న యాజమాన్యాలు తమ సౌకర్యాలను విస్తరించాలనుకుంటే, అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అలాగే, పుష్కరాల సందర్భంగా శాశ్వత లేదా తాత్కాలిక వసతి గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిని పరిశీలించి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పర్యాటక రంగం పరిశ్రమ హోదా పొందినందున ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివిధ రకాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. 'పుష్కరాల సమయంలో నగరానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతి సౌకర్యాలను కల్పించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రెవెన్యూ అధికారి ఆర్.కృష్ణనాయక్, ఎడిసి పివి.రామలింగేశ్వరరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రుక్కయ్య, హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - నిడదవోలు



ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

ప్రజారోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పనిచేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం పట్టణంలోని నెహ్రూనగర్-1లో రూ.1.36 కోట్లతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పేరుతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, ఫార్మసీ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రూ.1.01 కోట్ల నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ నిధులు, రూ.35 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో పాటు మున్సిపల్ సాధారణ నిధులు వెచ్చించి ఆసుపత్రుల నిర్మాణం చేపట్టామన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రహరీ కోసం ఇప్పటికే రూ.13 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను పూర్తి చేయలేకపోవడం వల్ల చాలా మంది పేదలకు వైద్యం అందలేదన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రతిఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కౌన్సిలర్లు, స్థానిక కూటమి నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కానవరం సొసైటీ అధ్యక్షునిగా దొరబాబు

ప్రజాశక్తి-రాజానగరం

కానవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్.దొరబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాజానగరం జనసేన పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా ఆయన సహకార సంఘం భవనానికి చేరుకున్నారు. ఆయనతో పాటు మరో ఇద్దరు సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. వారు మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే భూపాలపట్నం సహకార సంఘం అధ్యక్షునిగా మద్దిరెడ్డి బాబులు ప్రమాణ స్వీకారం చేశారు.

దాతల విగ్రహాలు ఆవిష్కరణ

బిక్కవోలు : మెళ్లురు జడ్‌పి హైస్కూల్ నిర్మాణానికి స్థలం దానం చేసిన చవ్వాకుల పెదభూలోకం, సుందరమాణిక్యం దంపతుల విగ్రహాలను అనపర్తి ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం ఆవిష్కరించారు. అలాగే చెవ్వాకుల పెద్ద భూలోకం, సుందర మాణిక్యం కళావేదికను ప్రారంభించి మాట్లాడారు. మెళ్ళురు గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో చవ్వాకుల పెదభూలోకం చేసిన కృషి మరువలేనిదన్నారు.



ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ ముప్పిడి తదితరులు

'ప్రజాశక్తి' ప్రజల పత్రిక

ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు


ప్రజాశక్తి - కొవ్వూరు

ప్రజాశక్తి ప్రజల పత్రిక అని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను గురువారం ఆయన ఆవిష్కరించారు. టిడిపి పట్టణ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను వెలికితీయడంతో ప్రజాశక్తి ముందువరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూర్యనేని సూర్యభాస్కరరామ్మోహన్(చిన్ని), అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, టిడిపి నాయకులు కాకర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ పుట్టిన రోజు వేడుకలను లిటరరీ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహిస్తామని ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. నాయకులు, కార్యకర్తలు దీన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సుపరిపాలనకు ఉప ఎన్నికల తీర్పు నిదర్శనం

ప్రజాశక్తి - నిడదవోలు

కూటమి సుపరిపాలనకు పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఉప ఎన్నికల విజయమే నిదర్శనమని టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించిన సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిపాజిట్లు కోల్పోయిన వైసిపికి, సొంత నియోజకవర్గంలోని జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికలు చెంపపెట్టు అన్నారు. జగన్ నియోజకవర్గంలో 30 ఏళ్లుగా అరాచకం రాజ్యమేలిందన్నారు. నేడు చంద్రబాబు వల్ల ప్రజాస్వామ్యయుతంగా ఓటింగ్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, నాయకులు ఎమ్‌డి షాజహాన్, ఆకుతోట సతీష్‌కుమార్, బి.రాజేశ్వరరావు, డి.ప్రసాద్‌రాజు, నూర్ అహ్మద్ పాషా, ఖలీద్ కరీం, ఘంటసాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హామీలు అమలు చేయాలి

ఎపి ఎన్‌హెచ్‌ఎం జెఎసి చైర్మన్ దయామణి

ప్రజాశక్తి-కొవ్వూరు



ఎపి ఎన్‌హెచ్‌ఎం సిబ్బందికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాని ఎపి ఎన్‌హెచ్‌ఎం జెఎసి చైర్మన్ దయామణి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2005లో ఉమ్మడి ఎపిలో నేషనల్ హెల్త్ మిషన్‌ను ప్రారంభించిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్‌లో 22 వేల మంది 186 కేడర్లలో అప్పటి నుంచి సేవలందిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేదలకు ఆరోగ్య సేవలు అందించడంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కోవిడ్ కాలంలో కూడా ప్రాణాలు పణంగా పెట్టి సేవలందించారని తెలిపారు. కొందరు కోవిడ్ భారిన పడి చనిపోయారన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఇతర కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలతో సమానంగా సేవలందిస్తున్నారని తెలిపారు. కాని వారికి అందే వేతనాలు, సౌకర్యాలు మాత్రం అందట్లేదన్నారు. 2018లో టిడిపి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు 10వ పిఆర్‌సిలో ఎంటిఎస్ ప్రకారం వేతనాలు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం 11వ పిఆర్‌సిలో ఎంటిఎస్‌ను అమలు చేయకుండా అన్యాయం చేసిందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగ సంఘ నాయకులతో చర్చించి ,అంగీకరించిన హామీలు నేటికి అమలు చేయలేదన్నారు. కేంద్ర గైడ్‌లెన్స్ ప్రకారం హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. రెండు దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని ఆశించామన్నారు. సమస్యలను పలు దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలన్నారు. మ్యూచువల్ ఐచ్చిక బదిలీలకు అవకాశం కల్పించాలని, క్లియర్ వేకెన్సీలు ఉన్నచోట బదిలీలకు అవకాశం ఇవ్వాలని, గత వేతన పెంపు కాలంలో ఒప్పందం ప్రకారం రావాల్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన 5 శాతం ఇంక్రిమెంట్ మూడు ఏళ్లకు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.

ఆటో డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకానికి నిరసనగా ఉండ్రాజవరం ఫ్రెండ్స్ ఆటో యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆటో డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడారు. ఉచిత బస్సు పథకం వల్ల తమ ఉపాధికి గండి పడుతుందన్నారు. కార్లు, బైకులు పెరగడంతో మహిళలు మాత్రమే ఆటోలను వినియోగిస్తున్నారన్నారు. మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో వారు కూడా దూరమవుతారన్నారు. ఇప్పటికే సరైన కిరాయిలు దొరక్క ఇబ్బందులకు గురవుతున్నామని ఉచిత బస్సు వల్ల తాము పూర్తిగా ఉపాధిని కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఈదా శ్రీను, వైస్ ప్రెసిడెంట్ వీరమల్ల సతీష్, సెక్రటరీ పోతునూరి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఐసెట్టి వరప్రసాద్, కోశాధికారి పి రాజేంద్ర ప్రసాద్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆటోడ్రైవర్లు

జిల్లాలో పలుచోట్ల వర్షం

ప్రజాశక్తి - యంత్రాంగం



తాళ్లపూడిలో నీట మునిగిన కాలనీ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల పల్లపు ప్రాంతాల్లోకి మోకాల్లోతు నీరు చేరింది. పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. **రాజమహేంద్రవరం రూరల్**లోని గురువారం మధ్యాహ్నం నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. ధవళేశ్వరంలోని బ్యారేజీ కాలనీ, హుకుంపేటలో ఆదర్శనగర్, బాలాజీ పేట ప్రాంతాల్లో పలుచోట్ల వర్షపునీరు నిలిచిపోయింది. ఇరిగేషన్ కార్యాలయాలకు వెళ్లే అడ్డరోడ్డు గుంతలో దారుణంగా తయారైంది. కనీసం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. **తాళ్ల పూడి** మెయిన్ బజార్‌తో పాటు అనేక మండలంలోని అనేక గ్రామాల్లో పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. వేగేశ్వరపురం కాలేజీ పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు బయటకు పోయే మార్గం లేక రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాలుగు రోడ్ల జంక్షన్ నీట మునగడంతో చెరువును తలపిస్తోంది. **గోపాలపురంలో** రాబోవు మూడు రోజులపాటు భారీ వర్ష సూచనలు మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ కె.అజయ్‌బాబు సూచించారు. రాబోవు మూడు రోజులపాటు అధిక వర్షం కురిసే అవకాశం ఉందని మండలంలోని రెవెన్యూ సిబ్బంది ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా నాలుగేళ్ల బాలుడి తీవ్ర గాయాలయ్యాడు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కాజులూరు మండలం శీలలంకకు చెందిన జల్లి బాలాజీ(34) తన నాలుగేళ్ల కుమారుడు లక్కీతో కలిసి అమలాపురం వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన బొలెరో వ్యాను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాలాజీ అక్కడకక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో అతని కుమారుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. అతనిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

10 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం శివారు అప్పన్నపాలెంలో సారా తయారీ కేంద్రంపై పోలీసులు గురువారం దాడి చేశారు. ఈ దాడిలో 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొన్నారు. 60 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడిలో ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టు కూలి మీద పడటంతో యువకుని మృతి

ప్రజాశక్తి - కడియం

మండలంలోని దుళ్ల గ్రామానికి చెందిన యువకుడు పాయకరావుపేట మండలం రాంభద్రపురం, శ్రీరాంపురం మధ్య ఊహించని ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుళ్ల గ్రామానికి చెందిన తొట్టా శ్రీనివాస్ అనకాపల్లి జిల్లా కేశవరం డెక్కన్ కెమికల్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం ఉదయం తన స్నేహితులతో కలిసి బైక్‌పై ఫ్యాక్టరీకి బయలుదేరాడు. దారిలో ఓ భారీ వక్షం కూలి శ్రీనివాస్ బైక్‌పై పడింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్(31) అక్కడిక్కడే మృతి చెందాడు. అతని స్నేహితుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పాయకరావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనివాస్‌కు రెండేళ్ల క్రితమే వివాహమైంది. ప్రస్తుతం భార్యతో కలిసి తుని పట్టణంలోని బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. శ్రీనివాస్ మతి వార్త తెలియగానే దుళ్ల గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న బస్సు- ఆటో

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలోని అనాతవరం సెంటర్ లో బస్సు ఆటో ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం నుంచి తిల్లకుప్ప వెళున్న బస్సు, అమలాపురం వైపు ఆటో అనాతవరం వద్ద గురువారం ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ ఎలిపే రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ అతనిని చికిత్స నిమిత్తం అమలాపురం ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

16న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక పొనుగుపాటి వీధిలోని రాధాకృష్ణ ఆలయం వద్ద ఈ నెల 16 ఉచిత నేత్ర శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహక కమిటీ ప్రతినిధులు లంకా విజయలక్ష్మి, లంకా మురళి, పెదిరెడ్ల రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సుభద్ర ఐ కేర్, డా. అగర్వాల్ కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్‌తో రావాలని సూచించారు.

అల్లిపూడిలో పొలంబడి

ప్రజాశక్తి - కోటనందూరు

అల్లిపూడిలో గురువారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి నాట్లు వేసేటప్పుడు నారు కొనలను తుంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ జగ్గ అప్పా రావు, సురేష్, వెంకటేష్, శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

టైపిస్టులకు 18 నుంచి శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం పరిధిలోని జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇవ్వనున్నట్టు ప్రిన్సిపల్ కెఎన్‌వి.ప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి బ్యాచ్ 60 మందికి ఈ నెల 18 నుంచి వారం రోజులపాటు నిర్వహిస్తామని చెప్పారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల జడ్‌పి, మండల పరిషత్ కార్యాలయాల్లో నేరుగా నియామకం పొందిన వారికి ఈ ప్రాథమిక శిక్షణ ఇస్తామన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణం, రిటర్నింగ్ వాల్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇఇ రామకృష్ణ, సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రత్యేక ఓపీ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సర్వజన సామాన్య ఆసుపత్రిలో గర్భిణులు, స్త్రీల వ్యాధుల బాధితులకు ప్రత్యేక ఓపీ రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఎంటి బ్లాక్ వద్ద ఏర్పాటు చేసినట్లు పరిపాలనా అధికారిణి డాక్టర్ ఎస్.లావణ్యకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గర్భిణులు తల్లి బిడ్డ విగ్రహం ఎదురుగా ఉన్న గేట్లో నుంచి ఆసుపత్రికి వస్తే ఓపి టికెట్, డాక్టర్ కన్సల్టేషన్, రక్త పరీక్షలు, మందులు అన్నీ ఎస్ఆర్ఎంటి బ్లాక్‌లోనే జరిగేటట్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



రైతులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందని మంత్రి సుభాష్ అన్నారు. నియోజవర్గంలోని రైతులు గురువారం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు .మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హసన్‌బాద నుంచి ర్యాలీ ద్రాక్షారామ మార్కెట్ యార్డు వరకు సాగింది. అన్నదాత సుఖీభవ పథకం అందుకున్న రైతులు, కూటమి పార్టీ నాయకులు భారీగా తరలివచ్చారు. సమావేశంలో మంత్రి సుభాష్ అన్నదాతలతో ముఖాముఖి నిర్వహించి రైతుల అభిప్రాయాలను, కూటమి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, ప్రధాని కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 6 వేలు వెరసి సంవత్సరానికి 20 వేలు చొప్పున ఆర్థిక సాయం రైతులుకు అందచేస్తా మన్నారు. తొలి విడతగా రూ.7 వేల చొప్పున రాష్ట్రంలో 46,85,838 రైతుల ఖాతాలో రూ. 3,174 కోట్లు కేంద్ర, రాష్ట్ర నిధులు జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 26 వేల మంది రైతులకు రూ.61 కోట్ల రాయితీ ఇచ్చామన్నారు. కిసాన్ డ్రోన్ ల కోసం 875 రైతు గ్రూపులకు రూ. 70 కోట్ల రాయితీలు ఇచ్చామన్నారు. నల్లబర్లీ పొగాకు రైతులకు చేయూతనిస్తూ 8 మిలియన్ కిలోలు కొనుగోలు చేసి రూ.273 కోట్ల చెల్లించామన్నారు. మామిడి, కోకో రైతులకు రూ. 184 కోట్లు లబ్ధి చేకూర్చామన్నారు. ఖరీఫ్ సీజన్లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 6 లక్షల మంది రైతుల దగ్గర కొనుగోలు చేసి రూ.8282 కోట్లు 24 గంటల లోపు చెల్లించామని, రబీ సీజన్లో 2 లక్షల మంది రైతుల దగ్గర 19.84 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రూ.4,575 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. 56 వేల మంది పాడి రైతులకు 50 శాతం రాయితీపై 5 వేల మెట్రిక్ టన్నుల పోషకాహార మేత ఇచ్చా మన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ప్రసాద్, పార్టీ ఆయా మండల అధ్యక్షులు ఉండవల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల డాక్టర్ బాబు, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, గరికపాటి సూర్యనారాయణ, చింతపల్లి వీరభద్రరావు, పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో ఉన్న రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా నియమితులైన ఛైర్మన్ అరిగెల సూర్యనారాయణ (సూరిబాబు) పర్సన్‌లు ఉందుర్తి సత్యనారాయణ, పితాని ప్రసాద్ అన్నారు. గురువారం పదవీ ప్రమాణ స్వీకార బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యల గురించి సొసైటీ ద్వారా రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు వంటి సౌకర్యాలు అందించి వ్యవసాయ రంగ అభివద్ధికి కషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు అరిగెల బలరామమూర్తి, శిరిగినీడి వెంకటేశ్వరరావు, డివివి.సత్యనారాయణ, బొంతు పెదబాబు, ఎఎంసి వైస్‌ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు,కొర్లపాటి గోపి, సుంకర బాలాజీ,నాగాబత్తుల సుబ్బారావు, సుంకర పేరయ్య నాయుడు, విళ్ల సుబ్బారావు, చిన్నం విజయారావు, ఎమ్.తాతాజీ, గిడ్డి ఆనందరావు, వెంకటేశ్వరరావు, అరిగెల బుజ్జి, రైతు నాయకులు ముత్యాల జమ్మీలు, సొసైటీ సిఇఒ అయ్యప్పనాయుడు, కూటమి శ్రేణులు, నాయకులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



అంబాజీపేట సొసైటీ ఛైర్మన్ సూరిబాబుకు పలువురి అభినందన

పెద్దాపురం గ్రామానికి పంచాయతీ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గోపాలపురం

పెద్దాపురం గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉంటుందని, తమ గ్రామానికి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని ఆ గ్రామ పెద్దలు కొర్లపాటి అన్నవరం, గన్నిన రామారాయుడు కోరారు.. గురువారం పెద్దాపురం గ్రామస్తులు, పెద్దలు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలంటూ తహశీల్దార్ కె.అజయ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వేలచింతలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దాపురం గ్రామంలో సుమారు 2,057 మంది జనాభా ఉన్నారన్నారు. 1518 మంది ఓటర్లు ఉన్నారని రెండు పోలింగ్ బూతులు ఉన్నట్లు తెలిపారు. గ్రామం నుంచి పంచాయతీ కార్యాలయం (సచివాలయం) సుమారు 4 కిలోమీటర్లు దూరంలో ఉండడంతో గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రత్యేక పంచాయతీ లేకపోవడంతో పెద్దాపురం గ్రామం అభివృద్ధికి నోచుకోవట్లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు (నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో అభివృద్ధికి నోచుకోవట్లేదన్నారు. ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు కొరకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ ఆమోదించిందన్నారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహశీల్దార్ తెలిపారు. అలాగే వారు ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుకు వినతిపత్రం అందించి సమస్యను వివరించారు.



ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుకు వినతిపత్రం అందిస్తున్న ఆ గ్రామస్తులు

బిఎస్ఎఫ్ జవాన్ జీవన్‌కు సత్కారం

ప్రజాశక్తి-నల్లజర్ల

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంఘ మిత్ర విద్యాలయ పూర్వ విద్యార్థి, బిఎస్ఎఫ్ జవాన్ కెల్లా ఏసుజీవన్‌ను గురువారం ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం ఆయన బిఎస్ఎఫ్‌లో నాయక్ ర్యాంక్ 6వ ఇంజినీరింగ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఏసు జీవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ విద్యార్థి దేశ రక్షణలో భాగస్వామిగా ఉండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కెల్లా వంశీకష్ణ, అకాడమిక్ ప్రిన్సిపల్ అంబటి సంఘమిత్ర, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కెల్లా ఏసు జీవన్‌ను సన్మానిస్తున్న సంఘమిత్ర యాజమాన్యం

గణపతి నవరాత్రులకు ఏర్పాట్లు

ప్రజాశక్తి -దేవరపల్లి

రాబోయే వినాయక చవితి సందర్భంగా దేవరపల్లి మండలం ఎర్నగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద ఉత్సవ రాటను ఉమా గణపతి యూత్ సభ్యులు గురువారం స్థాపించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూత్ ఆధ్వర్యంలో పదవ వార్షికోత్సవం జరుగుతుందని వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి అనంతరం ఊరేగింపు భారీ అన్న సమా రాధన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు

కడప జిల్లా ఎన్నికలు వైసిపికి చెంపపెట్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి- కొవ్వూరు

వైఎస్ఆర్ కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడం వైసిపికి చెంపపెట్టు అని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొవ్వూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా విశ్వాసం కోల్పోయారు అనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. ఆయన సొంత నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థికి డిపాజిట్లు కూడా దక్కకపోవడం దీనికి తార్కానమన్నారు. గతంలో కడప జిల్లాలో ఓట్లు రిగ్గింగ్ చేసుకుని అభ్యర్థులను బెదిరించి వైసిపి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా గెలుపొందిందన్నారు. నేడు ప్రజాస్వామిక బద్ధంగా స్థానిక ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వడం హర్షించదగిన విషయం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇలాకాలో టిడిపి ఘన విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ద్విశభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయుడు చౌదరి, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాయన రామకష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరపనేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయంపై సంబరాలు

కొత్తపేట: మండలంలోని వాడపాలెం కార్యాలయంలో పులివెందుల విజయంపై టిడిపి శ్రేణులు సంబరాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండార సత్యానందరావు మాట్లాడుతూ పులివెందులలో టిడిపి ప్రజాస్వామ్యం గెలిచినట్లయిందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.**మండపేట:** పులివెందుల గడ్డపై టిడిపి జెండా ఎగిరిందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండపేటలో ఆయన మాట్లాడారు.



వాడపాలెంలో కేక్ కట్ చేస్తున్న కొత్తపేట ఎంఎల్ఎ సత్యానందరావు

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరులోని శ్రీ సిద్ధార్థ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాఠశాలలో ముందుగా నిర్వహించడం ఆనందించదగిన విషయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. కృష్ణుడు, గోపికలు, రుక్మిణి సత్యభామ వేషధారణలు, విద్యార్థుల ప్రదర్శించిన నత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆలమూరులో సిద్ధార్థ పాఠశాల్లో విద్యార్థుల వేషధారణలు

మెరిట్ స్కాలర్‌షిప్‌ల అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పోలీసు అధికారుల, సిబ్బంది పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను ఎస్‌పి డి.నరసింహకిషోర్ గురువారం జిల్లా పోలీసులు కార్యాలయంలో అందించారు. 57 మందికి వీటిని అందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించినందుకు పిల్లలను అభినందించారు. తల్లదండ్రులు, గురువులను ఎప్పుడూ గౌరవించాలన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి కష్టపడాలని, విజయవంతమైన వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా నేరుగా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి(అడ్మిన్) ఎన్‌బిఎం.మురళీకృష్ణ, అడిషనల్ ఎస్‌పి(ఎఆర్) ఎల్.చించిరెడ్డి, ఎఆర్ డిఎస్‌పి రవికుమార్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.రఘురాం తదితరులు పాల్గొన్నారు.



ఇండియా చిత్రపటం ప్రదర్శించిన ఈదరాడ హైస్కూల్ విద్యార్థులు

ఆకట్టుకున్న బెలూన్లతో ఇండియా చిత్రపటం

ప్రజాశక్తి -మామిడికుదురు

ఈదరాడ హైస్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ బత్తుల శ్రీనివాస్ సహకారంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులు బెలూన్లతో ఇండియా చిత్రపటాన్ని రూపొందించారు జాతీయ పతాకంలోని మూడు రంగుల బెలూన్లను ఉపయోగించి తయారుచేసిన ఈ చిత్రంను పాఠశాలలో ప్రదర్శించారు. ఈ చిత్రం స్థానికులను విశేషంగా ఆకట్టుకుందని, విద్యార్థుల కషిని హెచ్ ఎం జి.సాయిబాబా అభినందించారు

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- కొవ్వూరు

నియోజకవర్గం లోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.9,57,558 విలువ గల చెక్కులను ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం అందజేశారు. కొవ్వూరు టిడిపి కార్యాలయంలో కొవ్వూరు టౌన్‌కు సంబంధించి 9 మంది లబ్ధిదారులకు రూ.6,57,558, విలువ చేసే చెక్కులు, చాగల్లు మండలం ఊనగట్ల గ్రామ లబ్ధిదారునికి రూ.3లక్షల విలువ చేసే ఎల్ఒసిని అందించారు. నియోజకవర్గ టిడిపి టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయుడుచౌదరి, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరపనేని చిన్ని, టిడిపి పట్టణఅధ్యక్షులు దాయన రామకష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు

పెరేడ్ రిహాసల్స్ పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పెరేడ్ రిహార్సల్స్‌ను ఎస్‌పి నరసింహకిశోర్ గురువారం పరిశీలించారు. అలాగే ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో 15న నిర్వహించే 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక పెరేడ్ రిహార్సల్స్, భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ఎస్‌పి మాట్లాడుతూ... పెరేడ్ బాగుందని, ఇదే స్ఫూర్తితో పెరేడ్‌ను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సమన్వయం పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అడిషన్ ఎస్‌పి(అడ్మిన్) ఎన్‌బిఎం.మురళీకృష్ణ, అడిషనల్ ఎస్‌ఎ(ఎఆర్) ఎల్.చెంచి రెడ్డి, డి.ఎస్.పి (ఏ.ఆర్) రవి కుమార్ , ఆర్.ఐ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం

ప్రజాశక్తి - కొత్తపేట

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించారు. కొత్తపేటలోని భాస్కరా పిల్లల ఆసుపత్రిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. అమలాపురం ఈదరపల్లికి చెందిన కుంపట్ల దుర్గ, సతీష్ దంపతులకు వివాహమై రెండు సంవత్సరాలైనా సంతానం కలగలేదు. తదుపరి వారు కొత్తపేటలోని భాస్కరా చిల్డ్రన్స్ ఐవిఎఫ్ ఆసుపత్రి డాక్టర్ ప్రదీప్తి కరణను సంప్రదించారు. ఆమె వైద్యంతో గర్భధారణ సాధ్యమైంది. స్కానింగ్‌లో ఒకే గర్భంలో ముగ్గురు పిల్లలు ఉన్నట్లు గుర్తించి, ఇది కొంత ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. అయితే తల్లిదండ్రులు ధైర్యంగా ముందుకు వచ్చారు .ఎనిమిదో నెలలో నొప్పులు రావడంతో డాక్టర్ ప్రదీప్తి కరణ బందం ఆపరేషన్ చేసి సురక్షితంగా ముగ్గురు పసికందులను బయటకుతీశారు. మొదట అమ్మాయి తరువాత అబ్బాయి, అమ్మాయి. ప్రస్తుతం తల్లి, పిల్లలు క్షేమంగా ఉన్నారు. పిల్లలను అదే ఆసుపత్రిలోని పిల్లల వైద్యులు మెంటే శ్రీధర్ ప్రత్యేక పర్యవేక్షణలో పరిశీలిస్తున్నారు.



ముగ్గురు శిశువులు

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S.No. 1017 of 2024
Between :
Smt. ASI ANNAPURNA ...Plaintiff
and
Smt. BADDIREDDY VENKATA NAGA RANI ...Defendant
Smt. Baddireddy Venkata Naga Rani, W/o. B. Srinivasa Rao, Door No. 2-60C-2, Beside Gowtham Concept School, Venkata Nagar, Kakinada, Kakinada District.
పై నెంబర్ దావా గ్రంథం నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు నుండి సమన్లు పంపించినను పుచ్చు కొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావునా సదరు ప్రతివాది అయిన మీరు **ది. 04-09-2025వ** తేదిన **ఉదయం గం. 10-30 ని॥లకు** పైన ఉదహరించిన శ్రీ కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న శ్రీ కోర్ట్ వారికి తెలియపరుచు కోనవలేను, లేని యెడల శ్రీ కోర్ట్ వారు మీ పరోక్షమునందు విచారించి తీర్మానము చేయుదురు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
పలివెల వెంకటేశ్వరరావు, B.Com., B.L., అడ్వకేట్, డో.నెం. 1-12-5, మిలిటరీ రోడ్, భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ.
కాకినాడ. ది.14-08-2025 సెల్: 98488 48152

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KAKINADA
I.A.No.106/2024 in O.S.No.289/2020
Between:-
Sindicate Bank, Temple Street, Kakinada Rep.By its Branch Manager Kakinada
...Petitioner/Plaintiff
And
Talluri Venkata Satya Krishna Mohan, and another
...Respondents/Deffendants
R1. Talluri Venkata Satya Krishna Mohan S/o. Veerabhadra Rao, Business, D.No.43-3-35, Market Street, Kakinada,
R2. A.Venkateswara Rao, S/o. Satyanarayana, Business, D.No.43-3-35, Market Street, Kakinada.
పై నెంబరు పిటిషన్‌లో1వ మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను, మీరు తీసుకొనకుండ ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.19-08-2025** సం॥రం తేదికి వాయిదా వేసినారు మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడలపై పిటిషన్ మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
పి.రమాకాంత్
అడ్వకేట్,డో.నెం.64-1ఎ-14
యస్.అచ్చుతపురం, కాకినాడ,
కాకినాడ జిల్లా,సెల్.9849215992

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది
బొబ్బా శ్రీనివాసు S/o. వీర్రాజ్, డోర్‌నెం. 1-12/1, పోలేరమ్మ గుడి, మడికి ఆలమూరు తూర్పుగోదావరి జిల్లాలో నివసిస్తున నాయొక్క ఒరిజినల్ లింక్‌క్రయ దస్తావేజు **నెం.2559/1986, ది.31-3-1986** రాజమండ్రి సబ్‌రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు **ది.10-08-2025వ** తేదిన నేను నా ఇంటినుండి ప్రకాష్‌నగర్ రౌండ్ పార్క్ వద్ద జిరాక్స్ తీయించుకొను నిమిత్తం వెళ్ళచుండగా పడిపోయినది. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చువలసిందిగా కోరుచున్నాను.
బొబ్బా శ్రీనివాసు
9849853725

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE: VIZIANAGARAM
I.A. /2023 IN T.O.P 30/2024
Between:
SRI. Tupakula Appanna and others .....Petitioners/plaintiffs
And:
Smt. Batchu Suramma and others .....Respondents/Defendants
TO: -
RESPONDENT NO: 7
SREE. Pendyala Venkanna, S/o. Late Satyam R/o. Venkateswara Colony; Kameswari Nagar, Kakinada, E.G.District.
NOTICE
Please take notice that the above named petitioner filed a T.O.P against respondents/defendants 1 to 10 and the Respondent No.7 for and the same stands posted to **8-9-2025** on that day you have to appear before this Honourable court either personally or through an Advocate by **10.30 A.M** along with your documents failing which the matter will be decided in your absence as per Law.
M. YOGESWARA RAO
ADVOCATE,
Vizianagaram